# నమస్తే ఉదయం
తెలుగు దినపత్రిక

రంగారెడ్డి | సంపుటి : 01 | సంచిక: 365 | పేజీలు: 4 | వెల: 4/- | శనివారం ● 20, జులై 2024 | ఎడిటర్: ఎం.వనితా రెడ్డి




## పాతబస్తీ బోనాలకు పటిష్ట భద్రత

- నగర పోలీస్ కమిషనర్ కొత్తకోట శ్రీనివాస్‌రెడ్డి

హైదరాబాద్,జూలై19(నమస్తే ఉదయం): పాత బస్తీలో జరిగే బోనాలకు వెయ్యి మంది పోలీస్ అధికారులు, సిబ్బందితో కట్టుదిట్టమైన బందోబస్తును ఏర్పాటు చేస్తున్నట్లు నగర పోలీస్ కమిషనర్ కొత్తకోట శ్రీనివాస్‌రెడ్డి తెలిపారు. లాల్ దర్వాజా సింహవాహిని మహాంకాళి దేవాలయం, అక్కన్న మాదన్న దేవాలయాలను ఆయన శుక్రవారం

మిగతా.. 2లో



దాడికి గురైన ఉద్యోగిని ఘటన విషయాలను అడిగి తెలుసుకుంటున్న టీజీఎస్‌పీడీసీఎల్ సీఎండి ముషారఫ్

## విద్యుత్ సిబ్బందిపై దాడి చేస్తే కఠిన చర్యలు:ముషారఫ్

హైదరాబాద్,జూలై 19(నమస్తే ఉదయం): విద్యుత్ అధికారులు,సిబ్బందిపై దాడి చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని టీజీఎస్ పి డీసీఎల్ సిఎండి ముషారఫ్ ఫరూఖీ హెచ్చరించారు.

హైదరాబాద్ మోతీనగర్ ఘటనలో గాయపడిన సిబ్బందిని పరామర్శించారు. వారికి అవసరమైన సహాయాన్ని అందించాలని అధికారులను ఆదేశించారు.

విద్యుత్ కనెక్షన్ నిలిపేశారన్న కారణంతో మురళీధర్ అనే వ్యక్తి సిబ్బందిపై విచక్షణారహితంగా దాడి చేశాడు. సిబ్బందికి తీవ్ర గాయాలయ్యాయి.



సచివాలయంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్కని కలిసి సికింద్రాబాద్ మహంకాళి బోనాల ఉత్సవాలకు ఆహ్వానించిన ఆలయ అర్చకులు, రాజ్యసభ సభ్యులు అనిల్ కుమార్ యాదవ్, దేవాదాయ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ శైలజా రామయ్యర్, దేవాదాయ శాఖ కమిషనర్ హనుమంతరావు, జీహెచ్ఎంసీ మేయర్ విజయలక్ష్మి, తదితరులు.

# త్వరలో విద్యా కమిషన్ ఏర్పాటు..

- విద్యా వ్యవస్థలో విప్లవాత్మక మార్పులు తీసుకువస్తాం...
- ప్రీ స్కూల్స్‌గా అంగన్‌వాడీలు, నాలుగు నుంచి 12వ తరగతి వరకు సెమీరెసిడెన్షియల్, రెసిడెన్షియల్ స్కూళ్లకు యోచన
- మార్పులకు విధాన పత్రం రూపొందించండి..
- యూనివర్సిటీ వీసీలు, బోధన, బోధనేతర సిబ్బందిని నియమిస్తాం : విద్యావేత్తలతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి




హైదరాబాద్, జూలై 19(నమస్తే ఉదయం): రాష్ట్రంలో విద్యా వ్యవస్థను మెరుగుపర్చడానికి త్వరలోనే విద్యా కమిషన్ ఏర్పాటు చేయనున్నట్లు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వెల్లడించారు. అంగన్‌వాడీ, ప్రాథమిక పాఠశాలలు మొదలు విశ్వ విద్యాలయాల వరకు నాణ్యమైన విద్య బోధన, నైపుణ్య శిక్షణ, ఉపాధి కల్పనకు తమ ప్రభుత్వ కట్టుబడి ఉందని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. రాష్ట్రంలో విద్యా వ్యవస్థ బలోపేతంపై చర్చించేందుకు విద్యావేత్తలతో సచివాలయంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి శుక్రవారం సాయంత్రం భేటీ అయ్యారు.

విద్యా వ్యవస్థ బలోపేతమే లక్ష్యంగా 11 వేలకుపైగా ఉపాధ్యాయ పోస్టుల నియామకాలకు నోటిఫికేషన్ విడుదల చేయడం, టెట్ నిర్వహణ, ఏడాదికి రెండు సార్లు టెట్ నిర్వహించాలని నిర్ణయించడం, పాఠశాలలు తెరిచిన రోజే పిల్లలందరికీ యూనిఫాంలు, పాఠ్య పుస్తకాల అందజేత, అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీల ద్వారా పాఠశాలల్లో మౌలిక వసతుల కల్పన చేపట్టిన విధానాన్ని ముఖ్యమంత్రి తెలియజేశారు. ప్రభుత్వ పాఠశాలల వ్యవస్థ బలోపేతానికి అవసరమైన అన్ని చర్యలు తీసుకుంటామని, విద్యావేత్తలు ఇచ్చే మంచి సూచనలు స్వీకరిస్తామని తెలియజేశారు. భేటీలో పాల్గొన్న ప్రొఫెసర్లు హరగోపాల్, కోదండరాం, పి.ఎల్.విశ్వేశ్వరరావు, శాంతా సిన్హా, ఆల్దాస్ జానయ్య, పద్మజా షా, లక్ష్మీనారాయణ, మాజీ ఐఏఎస్ అధికారి ఆకునూరి మురళి విద్యా వ్యవస్థ బలోపేతానికి పలు సూచనలు చేయడంతో పాటు ప్రస్తుతం ఎదుర్కొంటున్న సమస్యలను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి వివరించారు. అంగన్‌వాడీల్లో కార్యకర్తలకు బోధించే నైపుణ్యం ఉండడం లేదని, సరైన వసతులు లేవని ప్రొఫెసర్లు ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లారు. వాటిని ప్రీ స్కూల్స్‌గా మార్చి వాలంటీర్లను తీసుకొని వారికి శిక్షణ ఇచ్చి పూర్వ ప్రాథమిక విద్యకు అవసరమైన శిక్షణ ఇచ్చేలా తీర్చిదిద్దాలనే యోచన చేస్తున్నట్లు ముఖ్యమంత్రి తెలిపారు. మూడో తరగతి వరకు ప్రీస్కూల్‌లో బోధన అందేలా చూసి, నాలుగు నుంచి 12వ తరగతి వరకు సెమీ రెసిడెన్షియల్, రెసిడెన్షియల్ స్కూళ్ల ఏర్పాటుకు ప్రణాళిక రూపొందిస్తున్నట్లు ముఖ్యమంత్రి తెలిపారు. ఆయా స్కూళ్లకు వెళ్లేందుకు

మిగతా.. 2లో

## జూరాలకు పెరుగుతున్న వరద

గద్వాల జిల్లా ప్రతినిధి, జూలై 19(నమస్తే ఉదయం): ఎగువ ప్రాంతంలోని మహారాష్ట్ర, కర్ణాటక రాష్ట్రాల్లో కురుస్తున్న భారీ వర్షాలతో జూరాల ప్రాజెక్టుకు వరద ప్రవాహం క్రమంగా పెరుగుతోంది. కర్ణాటకలోని నారాయణపూర్ డ్యాం నుంచి 68,810 క్యూసెక్కుల వరద




నీటిని దిగువనకు విడుదల చేస్తున్నారు. శుక్రవారం సాయంత్రానికి 65,000 క్యూసెక్కుల వరద జూరాలకు వచ్చి చేరుతోంది. దీంతో అధికారులు 4యూనిట్ల ద్వారా విద్యుత్ ఉత్పత్తి ప్రారంభించారు. విద్యుత్పత్తికి 33,190క్యూసెక్కుల వరద నీటిని వినియోగిస్తున్నారు. ప్రాజెక్టు జూరాల పూర్తిస్థాయి నీటిమట్టం 318.51 మీటర్లు. ప్రస్తుతం 316.670 మీటర్ల వద్ద నీరు ఉన్నది. జలాశయంలో గరిష్టంగా 9.657 టీఎంసీలకు గాను 6.202 టీఎంసిల నీరు నిల్వ ఉంది. జూరాల మీద ఆదారపడిన నెట్టెంపాడు ఎత్తిపోతలకు 1500 క్యూసెక్కులు, కోయిల్ సాగర్ 1,300, ఎడమ కాలువకు 870, కుడి కాలువకు 367, సమాంతర కాలువకు 600 క్యూసెక్కుల చొప్పున వరద నీటిని విడుదల చేస్తున్నారు. శుక్రవారం సాయంత్రానికి జూరాల ఇన్ ఫ్లో 65,000 క్యూసెక్కులు నమోదు కాగ ఔట్ ఫ్లో 37,905 క్యూసెక్కుల నమోదైంది.

# డిసెంబరుకు గ్రూప్-2 వాయిదా..

- డిప్యూటీ సీఎంను కలిసిన అభ్యర్థులు వాయిదా అంశాన్ని పరిశీలించాలని టీజీపీఎస్సీ
- ఛైర్మన్‌కు సూచించిన భట్టి పరీక్షలు వాయిదా వేస్తున్నట్లు ప్రకటించిన కమిషన్

హైదరాబాద్, జూలై 19(నమస్తే ఉదయం): గ్రూప్-2 పరీక్షలు వాయిదా పడ్డాయి. ఆగస్టు 7, 8వ తేదీల్లో జరగాల్సిన ఈ పరీక్షలను డిసెంబరుకు వాయిదా వేశారు. ఈ మేరకు తెలంగాణ పబ్లిక్ సర్వీసు కమిషన్ (టీజీపీఎస్సీ) శుక్రవారం రాత్రి ఓ ప్రకటన విడుదల చేసింది. వరుసగా పోటీ పరీక్షలు ఉన్నందున గ్రూప్-2 పరీక్షలను వాయిదా వేయాలని అభ్యర్థులు కోరుతున్న విషయం తెలిసిందే. ఈ నెల 18న ప్రారంభమైన డీఎస్సీ పరీక్షలు ఆగస్టు 5 వరకు



కొనసాగనున్నాయి. వెంటనే ఆగస్టు 7, 8 తేదీల్లో గ్రూప్-2 పరీక్షలు ఉన్నాయి. దీంతో ఈ పరీక్షలను వాయిదా వేయాలని నిరుద్యోగులు డిమాండ్ చేశారు. ఈ నేపథ్యంలో గ్రూప్-2 అభ్యర్థులు, నిరుద్యోగులు శుక్రవారం సచివాలయంలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్కను కలిశారు.


గ్రూప్-2 పరీక్షలను డిసెంబరులో నిర్వహించడానికి ఉన్న సాధ్యాసాధ్యాలపై అధికారులతో చర్చిస్తామని భట్టి చెప్పారు. వెంటనే టీజీపీఎస్సీ ఛైర్మన్ మహేందర్‌రెడ్డికి ఫోన్ చేసి, పరీక్షలను డిసెంబరు చివరి వారానికి వాయిదా వేసే అంశాన్ని పరిశీలించాలని సూచించారు. ఉద్యోగ ఖాళీలను గుర్తించి, త్వరలోనే జాబ్ క్యాలెండర్‌ను విడుదల చేస్తామని భట్టి తెలిపారు. ప్రభుత్వాన్ని బెదిరించి, కేసుల పాలైతే అభ్యర్థులే నష్టపోతారని అన్నారు. స్వార్థ రాజకీయాలతో కొందరు చేసే కుట్రల్లో ఇరుక్కుని నష్టపోవద్దని అభ్యర్థులకు హితవు పలికారు. పోటీ పరీక్షలకు

మిగతా.. 2లో

## మైక్రోసాఫ్ట్ సర్వర్‌లో సమస్యలు

- విమాన సర్వీసులకు తీవ్ర అంతరాయం
- ప్రయాణికులకు నీళ్లు, ఆహార సేవలు అందించాలి
- అధికారులకు మంత్రి రామ్మోహన్ కఓనాయుడు ఆదేశం

న్యూఢిల్లీ,జూలై19(నమస్తే ఉదయం): మైక్రోసాఫ్ట్ సర్వర్‌లలో సమస్యల కారణంగా విమాన సేవలు ప్రభావితమయ్యాయి. చాలా కంపెనీల విమానాలు ఎగరలేకపోతున్నాయి. భారత దేశంలో, ఢిల్లీ, ముంబై




మిగతా.. 2లో

## బడ్జెట్ అసెంబ్లీ సమావేశాల్లోనే తెలంగాణ స్కిల్స్ యూనివర్సిటీ బిల్లు

- 17 కోర్సులు, ఏటా 20 వేల మందికి శిక్షణ
- ప్రైవేటు కంపెనీల భాగస్వామ్యంతో నిర్వహణ
- హైదరాబాద్ లోనే హెడాఫీస్..మెయిన్ క్యాంపస్
- బడ్జెట్ సమావేశాల్లోనే బిల్లు పెట్టే యోచన
- నిధులకు రాజీ పడేది లేదు.. ఉపాధి కల్పించటమే లక్ష్యం
- ముసాయిదాకు పలు మార్పులు సూచించిన సీఎం

హైదరాబాద్, జూలై 19(నమస్తే ఉదయం): తెలంగాణ స్కిల్స్ యూనివర్సిటీ ఏర్పాటుపై ఈ బడ్జెట్ అసెంబ్లీ సమావేశాల్లోనే బిల్లు ప్రవేశ పెట్టేందుకు సిద్ధంగా ఉండాలని ముఖ్యమంత్రి ఏ.రేవంత్ రెడ్డి అధికారులను ఆదేశించారు. పరిశ్రమల అవసరాలకు అనుగుణంగా విద్యార్థినీ విద్యార్థులకు నైపుణ్యాల శిక్షణను అందించి ఉద్యోగ అవకాశాలు

మిగతా.. 2లో





## ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ వెల్ఫేర్ పాఠశాలల ఏర్పాటు

- భూముల గుర్తింపు, మౌలిక సదుపాయాల కోసం కార్యాచరణ
- అధికారులతో సమీక్షించిన సిఎస్ శాంతికుమారి

హైదరాబాద్,జూలై19(నమస్తే ఉదయం): రాష్ట్రంలో ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ వెల్ఫేర్ పాఠశాలల ఏర్పాటు కోసం భూముల గుర్తింపు, ఇతర మౌలిక సదుపాయాల కోసం తీసుకోవాల్సిన చర్యలపై సీఎం శాంతి కుమారి శుక్రవారం సచివాలయంలో వివిధ సంక్షేమ శాఖల ఉన్నతాధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ వెల్ఫేర్ పాఠశాలలో మౌలిక సదుపాయాలు కల్పించాలని, పాఠశాలల్లో విశాలమైన తరగతి గదులు, ఆట స్థలాలు, తల్లిదండ్రులు తమ పిల్లలను కలవడానికి ప్రత్యేక గది ఉండేలా చూడాలని.. భవనాలన్నింటికీ ఏకరీతి డిజైన్‌ను వారంలోగా సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు. పనుల పురోగతిని పర్యవేక్షించేందుకు ప్రభుత్వ సలహాదారుతో కూడిన కమిటీని ఏర్పాటు చేయాలని ఆమె సూచించారు. ప్రిన్సిపల్ సెక్రటరీ సోషల్ వెల్ఫేర్ డిపార్ట్‌మెంట్ ఈ ప్రాజెక్ట్‌కి నోడల్ ఆఫీసర్‌గా, ఇతర సంక్షేమ శాఖల కార్యదర్శులు సభ్యులుగా ఉంటారన్నారు. 49 రెసిడెన్షియల్ వెల్ఫేర్ పాఠశాలలకు ప్రతిపాదనలు సిద్ధంగా ఉన్నాయని, అందులో ఎనిమిది పాఠశాలలు ఈ ఏడాది గ్రౌండింగ్‌కు సిద్ధంగా ఉన్నాయని అధికారులు తెలిపారు. 31 రెసిడెన్షియల్ వెల్ఫేర్ పాఠశాలలకు ఇప్పటికే జిల్లా కలెక్టర్లు భూమిని గుర్తించగా, మిగిలిన పది పాఠశాలలకు సంబంధించి భూమి గుర్తింపు ప్రక్రియ కొనసాగుతోందని అధికారులు పేర్కొన్నారు. భూముల గుర్తింపు, ఇతర మౌలిక సదుపాయాల కోసం

మిగతా.. 2లో

## 8కోట్ల ఉద్యోగాల సృష్టి.. మరో ట్రాష్

- ప్రధాని మోడీ ప్రకటనపై ఖర్గే మండిపాటు

న్యూఢిల్లీ,జూలై19(నమస్తే ఉదయం): ఎనిమిది కోట్ల ఉద్యోగాలు సృష్టించామన్న ప్రధాని నరేంద్ర మోడీ ప్రకటనను కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే శుక్రవారం తీవ్రంగా విమర్శించారు. ప్రధాని మోడీ 'ఒకదాని తరువాత ఒకటిగా అబద్ధం చెప్పడం' ద్వారా యువత 'పుండుపై కారం చల్లుతున్నారు' అని ఖర్గే ఆరోపించారు. గడచిన మూడు నాలుగు సంవత్సరాల్లో ఎనిమిది కోట్ల కొత్త ఉద్యోగాలు సృష్టించడం నిరుద్యోగితపై తప్పుడు కథనాలు వ్యాప్తి చేసేవారి నోళ్లు 'మూతపడ్డాయి' అని ప్రధాని మోడీ క్రితం వారం ఉద్ఘాటించిన నేపథ్యంలో ఖర్గే ఈ విమర్శ



చేశారు. ఉపాధి కల్పనపై ఆర్‌బిఐ ఇటీవల విడుదల చేసిన నివేదికను ప్రధాని

మిగతా.. 2లో

## తెలుగు రాష్ట్రాల అధికారుల నిర్లక్ష్యం

- నిధుల కేటాయింపులో ముందుకు రాని ప్రభుత్వాలు
- పెద్దవాగు కట్ట తెగడంతో భారీగా నష్టం

ఖమ్మం,జూలై19(నమస్తే ఉదయం): ఖమ్మం జిల్లాలో పెద్దవాగు ప్రాజెక్టు భద్రత, నిర్వహణ విషయంలో గోదావరి బోర్డు చాలా రోజులుగా అప్ర మత్తం చేస్తూన్నా నాటి ప్రభుత్వాల నిర్లక్ష్యం కారణంగా ఇప్పుడు పెద్ద విపత్తే జరిగింది. వాగు కట్ట తెగి పోవడంతో



నీరు కిందికి పోవడంతో పాటు భారీ నష్టం వాటిల్లింది. పూర్తిస్థాయి మరమ్మతులు, ఆధునికీకరణకు నిధులు కేటాయించాలంటూ పలుమార్లు లేఖలు రాసినా ఆంధ్రప్రదేశ్‌లోని అప్పటి జగన్ ప్రభుత్వం పూర్తిగా పెడచెవిన పెట్టింది. నేడు 14 గ్రామాల ప్రజల జల దిగ్బంధానికి కారణమైంది.

మిగతా.. 2లో



## 18 క్వింటాళ్ల రేషన్ బియ్యం పట్టివేత

**గద్వాల జిల్లా ప్రతినిధి, జూలై 19(నమస్తే ఉదయం):**
అక్రమంగా తరలిస్తున్న 18 క్వింటాళ్ల బియ్యాన్ని సీజ్ చేసి, ఒకరి పై కేసు నమోదు చేశారు. గద్వాల టౌన్ ఎస్ఐ శ్రీనివాసులు తెలిపిన వివరాల ప్రకారం... ధరూర్ మండలం పారుచ్చర్ల గ్రామానికి చెందిన సహదేవుడు రేషన్ కార్డు లబ్దిదారుల నుంచి రేషన్ బియ్యాన్ని తక్కువ ధరకు కొనుగోలు చేసి ఎక్కువ ధరకు విక్రయించేందుకు రాయచూరు కు బొలేరో వాహనంలో అక్రమంగా తరలిస్తుండగా సమాచారం మేరకు పోలీసులు దాడి చేసి రాఘవేంద్ర కాలనీ సమీపంలో వాహనాన్ని పట్టుకున్నారు. అందులో 18 క్వింటాళ్ల రేషన్ బియ్యం ఉన్నట్లు పోలీసులు గుర్తించారు. బొలేరో వాహనాన్ని, బియ్యాన్ని స్వాధీనం చేసుకుని పోలీస్ స్టేషన్‌కు తరలించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

## విద్యుత్‌షాక్‌తో మహిళ మృతి

**గద్వాల(కేటిదొడ్డి), జూలై 19(నమస్తే ఉదయం):**
కేటిదొడ్డి పోలీస్ స్టేషన్ పరిధిలోని గంగన్ పల్లి గ్రామానికి చెందిన జంగిలమ్మ(46) విద్యుత్‌షాక్‌తో శుక్రవారం మృతి చెందింది. మృతిరాలి భర్త గిర్ని జయన్న తెలిపిన వివరాల ప్రకారం గ్రామ శివారులో గల తమ వ్యవసాయ పొలం వద్ద ఏర్పాటు చేసుకున్న పసువుల షెడ్డు వద్ద ప్రమాదవశాత్తు విద్యుత్‌షాక్‌కుగురై అక్కడికక్కడే మృతి చెందింది. పసువుల షెడ్డుకు విద్యుత్ సరఫరా కావడంతో ఈ ప్రమాదం చోటు చేసుకున్నట్లు ఆయన తెలిపారు. మృతురాలికి భర్తతో పాటు ఇద్దరు కుమారులు, ఇద్దరు కుమార్తెలు ఉన్నారు. కుటుంబసభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై శ్రీనివాస్ రావు తెలిపారు.



## మొక్కల పెంపకంతో సంపూర్ణ ఆరోగ్యం: కౌన్సిలర్ ఉషారాణి

**గండిపేట, జూలై19(నమస్తే ఉదయం):**
మొక్కలు నాటి పర్యావరణాన్ని కాపాడినప్పుడే సంపూర్ణ ఆరోగ్యానికి దోహదపడుతుందని నార్సింగి మున్సిపాలిటీ 17వ వార్డు కౌన్సిలర్ ఉషారాణి ప్రజలను కోరారు. శుక్రవారం నార్సింగి మున్సిపాలిటీ పరిధిలో 17వ వార్డులో వన మహోత్సవం కార్యక్రమంలో భాగంగా కౌన్సిలర్ ఉషారాణి జామ, మల్లె, గులాబీ, మామిడి, నిమ్మ, దానిమ్మ, ఉసిరి



మొక్కలను ఇంటింటికి పంపిణీ చేశారు.

ఈ కార్యక్రమంలో వార్డ్ ఆఫీసర్ మంజుల, శానిటేషన్ సూపర్వైజర్ జనార్దన్ రెడ్డి, మున్సిపల్ కార్మికులు, మహిళలు, బస్తివాసులు పాల్గొన్నారు.

## త్వరలో విద్యా కమిషన్ ఏర్పాటు..

(మొదటి పేజీ తరువాయి)
విద్యార్థులకు ఉచిత రవాణా సదుపాయం యోచన తమకు ఉందన్నారు. పదేళ్లుగా యూనివర్సిటీల్లో బోధన సిబ్బంది నియామకం జరగలేదని, వీసీలు లేరని ప్రొఫెసర్లు ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లారు. వీసీల నియామకానికి ఇప్పటికే సెర్చ్ కమిటీలు వేశామని, త్వరలోనే వీసీల నియామకం పూర్తవుతుందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలిపారు. యూనివర్సిటీలకు డెవలప్‌మెంట్ గ్రాంట్స్ ఇవ్వాలని, ప్రతి యూనివర్సిటీలో వివిధ అంశాలపై లోతైన చర్చ, వాస్తవాల వెల్లడికి అభివృద్ధి చరిత్రకు సంబంధించిన అధ్యయన కేంద్రాలు ఏర్పాటు చేయాలని ప్రొఫెసర్ ఆల్దాస్ జానయ్య ముఖ్యమంత్రికి విజ్ఞప్తి చేశారు. విద్యా సూచికలో తెలంగాణ అట్టడుగున ఉందని, తామంతా ఉస్మానియా విశ్వ విద్యాలయంలోనే చదువుకున్నామని, ప్రపంచ దేశాలన్నీ తిరిగి వచ్చామని, ప్రస్తుతం ఓయూలోనూ విద్యా ప్రమాణాలు పడిపోయాయని ప్రొఫెసర్ హరగోపాల్, ప్రొఫెసర్ శాంతా సిన్హా ఆవేదన వ్యక్తం చేశారు. విద్యా వ్యవస్థ బలోపేతానికి తాము ఇప్పటికే మంత్రులు శ్రీధర్‌బాబు, సీతక్క, పొన్నం ప్రభాకర్‌లతో క్యాబినెట్ సబ్ కమిటీ ఏర్పాటు చేశామని ముఖ్యమంత్రి తెలిపారు. విద్యా వ్యవస్థలో తీసుకురావల్సిన మార్పులపై విధాన పత్రం రూపొందిస్తే.. దానిపై చర్చించి ఒక నిర్ణయం తీసుకుంటామని ముఖ్యమంత్రి అన్నారు. ఆయా అంశాలపై క్యాబినెట్ సబ్ కమిటీతోనూ చర్చించాలని వారికి సూచించారు. విద్యా వ్యవస్థ బలోపేతానికి ప్రపంచ బ్యాంకు, ఏసియన్ డెవలప్‌మెంట్ బ్యాంకు అతి తక్కువ వడ్డీకి, దీర్ఘకాల రుణాలు ఇస్తాయని, ఇప్పటికే పలు రాష్ట్రాలు వాటి సాధనకు ప్రయత్నిస్తున్నాయని ప్రొఫెసర్ ఆల్దాస్ జానయ్య ముఖ్యమంత్రికి తెలియజేశారు. ఆ అంశాన్ని పరిశీలిస్తామని ముఖ్యమంత్రి హామీ ఇచ్చారు. ఉమ్మడి రాష్ట్రంలో 11 శాతంగా ఉన్న విద్యా శాఖ బడ్జెట్ తెలంగాణ ఏర్పడిన తర్వాత 6.4 శాతానికి పడిపోయిందని, విద్యా వ్యవస్థ బలోపేతానికి బడ్జెట్ పెంపు అవసరమని ప్రొఫెసర్ హరగోపాల్ తెలిపారు. తాను, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క ఇద్దరం ప్రభుత్వ పాఠశాలల్లోనే చదువుకున్నామని, కచ్చితంగా ప్రభుత్వ విద్యా వ్యవస్థ బలోపేతానికి బడ్జెట్ పెంచుతామని ముఖ్యమంత్రి తెలిపారు. విద్యా వ్యవస్థలో విప్లవాత్మక మార్పులు తేవాలని ముఖ్యమంత్రి నిర్ణయించారని, బడ్జెట్ కేటాయింపులు తప్పకుండా పెంచుతామని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క తెలిపారు. భేటీలో ప్రభుత్వ సలహాదారు కే.కేశవరావు, ముఖ్యమంత్రి ప్రధాన కార్యదర్శి శేషాద్రి, ముఖ్యమంత్రి కార్యదర్శి మాణిక్‌రాజ్, విద్యా శాఖ ముఖ్య కార్యదర్శి బుర్రా వెంకటేశం పాల్గొన్నారు.

## డిసెంబరుకు గ్రూప్-2 వాయిదా..

(మొదటి పేజీ తరువాయి)
సిద్ధమయ్యేవారి కోసం నియోజకవర్గాల్లో అంబేడ్కర్ నాలెడ్జ్ సెంటర్లను ప్రారంభిస్తామన్నారు. మంత్రి భట్టి సూచనల తర్వాత గ్రూప్–2 పరీక్షలను డిసెంబరుకు వాయిదా వేస్తున్నట్లు టీజీపీఎస్సీ ఓ ప్రకటనలో తెలిపింది. అయితే పరీక్షల తేదీలను మాత్రం ప్రకటించలేదు.

గ్రూప్–2 పరీక్షలను వాయిదా వేస్తూ రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకోవడం నిరుద్యోగుల విజయమని బీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధి రాణి రుద్రమ తెలిపారు. నిరుద్యోగులకు మద్దతుగా బీజేపీ చేసిన పోరాటానికి ప్రభుత్వం దిగి వచ్చిందన్నారు. కొత్త తేదీల ప్రకటనతో పాటు పోస్టుల సంఖ్య పెంపుపై కూడా సానుకూల నిర్ణయం తీసుకోవాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.

### బడ్జెట్ అసెంబ్లీ సమావేశాల్లోనే

# తెలంగాణ స్కిల్స్ యూనివర్సిటీ బిల్లు

(మొదటి పేజీ తరువాయి)
కల్పించే సమున్నత లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ఈ యూనివర్సిటీని ఏర్పాటు చేస్తుందని అన్నారు. ఈ యూనివర్సిటీ ఏర్పాటుకు, నిర్వహణకు ఎంత ఖర్చు అయినా భరించేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందని చెప్పారు.

స్కిల్ యూనివర్సిటీపై సచివాలయంలో శుక్రవారం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్కతో కలిసి సమీక్ష సమావేశం నిర్వహించారు. ఢిల్లీ, హర్యానాలో ఉన్న స్కిల్ యూనివర్సిటీలను పరిశీలించి, తెలంగాణలో స్కిల్ యూనివర్సిటీ ఏర్పాటుకు రాష్ట్ర పరిశ్రమల విభాగం నమూనా ముసాయిదాను తయారు చేసింది. ఈ యూనివర్సిటీలో నిర్వహించే కోర్సులు, వాటి వ్యవధి, నిర్వహణకు అవసరమయ్యే మౌలిక వసతులు, నిర్వహణకు అవసరమయ్యే నిధులు, వివిధ కంపెనీల భాగస్వామ్యంపై పరిశ్రమల శాఖ ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి జయేశ్ రంజన్ పవర్ పాయింట్ ప్రజంటేషన్ ప్రదర్శిం చారు. కొత్త యూనివర్సిటీకి 'తెలంగాణ స్కిల్స్ యూనివర్సిటీ' అని పేరు పెట్టాలని నిర్ణయం తీసుకున్నారు. ప్రైవేటు సంస్థల భాగస్వామ్యంతో (పీపీపీ మోడల్లో) స్కిల్స్ యూనివర్సిటీ నెలకొల్పుతారు. లాభాపేక్ష లేకుండా స్వయం ప్రతిపత్తి ఉండేలా దీనిని ఏర్పాటు చేయాలని నిర్ణయం తీసుకున్నారు. మూడు నాలుగేండ్ల కాల వ్యవధి ఉండే డిగ్రీ కోర్సులతో పాటు ఏడాది డిప్లొమా, మూడు నుంచి నాలుగు నెలల వ్యవధి ఉండే సర్టిఫికెట్ కోర్సులు ఇందులో నిర్వహిస్తారు. తెలంగాణలో అభివృద్ధి చెందుతున్న వివిధ రంగాలు, పరిశ్రమల భవిష్యత్తు అవసరాలకు అనుగుణంగా కొత్త కోర్సులను ఎంపిక చేశారు. మొత్తం 17 ప్రాధాన్య రంగాలను గుర్తించారు. ఫార్మా, కన్స్ట్రక్షన్, బ్యాంకింగ్ ఫైనాన్స్ సర్వీసెస్, ఈ కామర్స్ అండ్ లాజిస్టిక్స్, రిటైల్, యానిమేషన్ విజువల్ ఎఫెక్ట్స్ గేమింగ్ అండ్ కామిక్స్.. తొలుత ఆరు రంగాల్లో ఉపాధి అవకాశాలున్న కోర్సులను ప్రవేశ పెడుతారు. ప్రతి కోర్సును సంబంధిత రంగంలో పేరొందిన ఒక కంపెనీ భాగస్వామ్యం ఉండేలా అనుసంధానం చేస్తారు. అందుకు సంబంధించి ప్రభుత్వం కంపెనీలతో ఎంవోయూ చేసుకుంటుంది. తొలి ఏడాది రెండు వేల మందితో ప్రారంభించి, క్రమంగా ఏడాదికి 20 వేల మందికి ఈ కోర్సుల్లో అడ్మిషన్లు కల్పిస్తారు.

హైదరాబాద్‌లో ఇంజనీరింగ్ స్టాఫ్ కాలేజీ క్యాంపస్‌తో పాటు జిల్లా కేంద్రాల్లో ప్రాంతీయ ప్రాంగణాలు (శాటిలైట్ క్యాంపస్లు) ఏర్పాటు చేయాలనే చర్చ జరగింది. జిల్లా కేంద్రాల్లో శాటిలైట్ క్యాంపస్ లు ఏర్పాటు చేస్తే.. వాటిలో చేరే వారి సంఖ్య తక్కువగా ఉంటుందని, అందరూ హైదరాబాద్ క్యాంపస్ లో చేరేందుకు పోటీ పడుతారని ముఖ్యమంత్రి అన్నారు. అందుకే హైదరాబాద్ లోనే అందరికీ శిక్షణను అందించేలా ఏర్పాట్లు చేయాలని, ఈఎస్సీతో పాటు న్యాక్ క్యాంపస్ ఉపయోగించుకోవాలని, అవసరమైన మౌలిక వసతి సదుపాయాలుండే వివిధ ప్రాంగణాలను గుర్తించాలని సూచించారు. భూదాన్ పోచంపల్లిలో ఉన్న స్వామి రామానంద తీర్థ రూరల్ ఇన్స్టిట్యూట్ లో ఉన్న సదుపాయాలను అధికారులు స్వయంగా వెళ్లి పరిశీలించాలని సీఎం ఆదేశించారు.

డిమాండ్ ఎక్కువగా ఉన్న రంగాలపైనే ఎక్కువ దృష్టి పెట్టాలని, రాష్ట్రంలో ఫార్మా కంపెనీల్లో ఉద్యోగ అవకాశాలు ఎక్కువగా ఉన్నందున, అటువంటి కోర్సుల్లో ఎక్కువ సీట్లు ఉండాలని చెప్పారు. ఈ కోర్సులు పూర్తి చేసిన విద్యార్థులకు ఉద్యోగ అవకాశాలు కల్పించేలా ప్రణాళికలు ఉండాలని, ఇందుకు సంబంధించి ముందుగానే వివిధ కంపెనీలతో చర్చించాలని సీఎం అధికారులను ఆదేశించారు. మిగతా యూనివర్సిటీలు అనుసరించిన విధానాలను పరిశీలించి కొత్త యూనివర్సిటీ సంస్థాగత నిర్మాణాన్ని తయారు చేయాలని సూచించారు. ఈ సమావేశంలో చర్చించిన అంశాలు, తీసుకున్న నిర్ణయాలకు అనుగుణంగా పలు మార్పులు చేర్పులు చేసి ముసాయిదాను సిద్ధం చేయాలని సీఎం ఆదేశించారు.

## మైక్రోసాఫ్ట్ సర్వర్‌లో సమస్యలు

(మొదటి పేజీ తరువాయి)
మరియు బెంగళూరు విమానాశ్రయాలలో విమానాలు షెడ్యూల్ కంటే ఆలస్యంగా నడుస్తున్నాయి. ఈ సాంకేతిక సమస్యల తర్వాత భారత ప్రభుత్వం మైక్రోసాఫ్ట్‌ను సంప్రదించింది. అనేక దేశాల ప్రభుత్వాలు అత్యవసర సమావేశాలు ఏర్పాటు చేశాయి. స్పైస్‌జెట్, ఇండిగో,అకాసా ఎయిర్‌లైన్స్ కూడా ఇలాంటి సాంకేతిక సమస్యలను ఉదహరించాయి. ఇండిగో, స్పైస్‌జెట్ వంటి విమానయాన సంస్థలు సర్వర్ సమస్యల కారణంగా సర్వీసులు నిలిచిపోయాయని చెబుతున్నాయి.

తాజాగా ఈ సమస్య పరిష్కారమైనట్లు వార్తలు వస్తున్నాయి. ఈ సమస్య వల్ల విమానాశ్రయాల్లో ప్రయాణికులు ఇబ్బందులకు గురయ్యారు. ఈ అంశంపై తాజాగా పౌర విమానయాన శాఖ మంత్రి రామ్ మోహన్ నాయుడు ఓ పత్రికా ప్రకటన విడుదల చేశారు. అంతరాయం వల్ల ప్రభావితమైన ప్రయాణికులకు నీరు, ఆహారం అందిస్తుందని మంత్రి తెలిపారు.

ప్రయాణికుల పట్ల విమానాశ్రయ అధికారులు, విమానయాన సంస్థలు సానుభూతితో వ్యవహరించాలి. విమాన సర్వీసుల ఆలస్యం కారణంగా ప్రయాణికులకు అదనపు సీటింగ్, వాటర్, ఆహారాన్ని తప్పక అందించాలి.

ప్రయాణీకుల సురక్షిత ప్రయాణం కోసం టెక్నికల్ టీమ్ కృషి చేస్తోంది. ఇలాంటి సమయాల్లో ప్రయాణీకుల సహకారం కూడా తప్పకుండా అవసరం. టెక్నికల్ సమస్య, విమాన సర్వీసుల రాకపోకలపై ఎలాంటి అప్‌డేట్ ఉన్నా ప్రయాణీకులకు వెంటనే తెలియజేయాలి.

విమానాశ్రయాల్లో ప్రయాణీకుల అవసరాల కోసం అదనపు సిబ్బందిని కూడా ఏర్పాటు చేశాం. మైక్రోసాఫ్ట్ సంస్థతో అధికారులు టచ్‌లోనే ఉన్నారు.వీలైనంత త్వరగా మామూలు పరిస్థితులు నెలకొంటాయని తెలిపారు.

## ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ వెల్ఫేర్ పాఠశాలల ఏర్పాటు

(మొదటి పేజీ తరువాయి)
తీసుకోవలసిన చర్యలపై ఉన్నతాధికారులతో సమీక్షించారు. ముఖ్యమంత్రి దార్శనికత మేరకు ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ వెల్ఫేర్ పాఠశాలలో మౌలిక సదుపాయాలు కల్పించాలని, పాఠశాలల్లో విశాలమైన తరగతి గదులు, ఆట స్థలాలు, తల్లిదండ్రులు తమ పిల్లలను కలవడానికి ప్రత్యేక గది మొదలైనవి ఉండాలని, ఈ భవనాలన్నింటికీ ఏకరీతి డిజైన్‌ను వారంలోగా సిద్ధం చేయాలని ఆమె అధికారులను ఆదేశించారు. పనుల పురోగతిని పర్యవేక్షించేందుకు ప్రభుత్వ సలహాదారుతో కూడిన కమిటీని ఏర్పాటు చేయాలని ఆమె సూచించారు.

ప్రిన్సిపల్ సెక్రటరీ సోషల్ వెల్ఫేర్ డిపార్ట్‌మెంట్ ఈ ప్రాజెక్ట్‌కి నోడల్ ఆఫీసర్‌గా, ఇతర సంక్షేమ శాఖల కార్యదర్శులు సభ్యులుగా ఉంటారు. 49 రెసిడెన్షియల్ వెల్ఫేర్ పాఠశాలలకు ప్రతిపాదనలు సిద్ధంగా ఉన్నాయని, అందులో ఎనిమిది పాఠశాలలు ఈ ఏడాది గ్రౌండింగ్‌కు సిద్ధంగా ఉన్నాయని అధికారులు తెలిపారు. 31 రెసిడెన్షియల్ వెల్ఫేర్ పాఠశాలలకు ఇప్పటికే జిల్లా కలెక్టర్లు భూమిని గుర్తించగా, మిగిలిన 10 పాఠశాలలకు సంబంధించి భూమి గుర్తింపు పక్రియ కొనసాగుతోందని అధికారులు పేర్కొన్నారు.

రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు శ్రీనివాస్ రాజు, రెవెన్యూ శాఖ ముఖ్య కార్యదర్శి నవీన్ మిట్టల్, ఎస్సీ అభివృద్ధి శాఖ ముఖ్యకార్యదర్శి శ్రీధర్, టీఎస్‌డబ్ల్యూఆర్‌ఈఐఎస్ కార్యదర్శి అలుగు వర్షిణి, మైనార్టీ సంక్షేమ శాఖ కమిషనర్ తఫ్సీర్ ఇక్బాల్ ఇతర అధికారులు ఈ సమావేశంలో పాల్గొన్నారు.

### బీసీ జనగణన తరవాతే

## పంచాయతీ ఎన్నికలు

**నాలుగు గోడల మధ్య నిర్ణయాలు తీసుకోం**
**బిఆర్ఎస్ చచ్చిన పాముతో సమానం**
**మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి**

**కరీంనగర్,జూలై19(నమస్తే ఉదయం):**
బీసీ జనగణన అనంతరం తెలంగాణలో పంచాయతీ ఎన్నికలు నిర్వహిస్తామని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. నాలుగు గోడల మధ్య తాము ఏ నిర్ణయాలు తీసుకోవడం లేదని, తమది ప్రజా ప్రభుత్వమని తెలంగాణ రెవెన్యూ,గృహ నిర్మాణం శాఖల మంత్రి పొంగులేటి పేర్కొన్నారు. ప్రజల మధ్యలో వారి అభిప్రాయాలకు అనుగుణంగా కాంగ్రెస్ పాలిస్తుందని క్లారిటీ ఇచ్చారు. గత ప్రభుత్వం కేంద్రంతో భేషజాలకు పోవడంతో తెలంగాణ ప్రయోజనాలకు నష్టం వాటిల్లిందన్నారు. ఇతర రాష్ట్రాలకు ఇస్తున్నట్లే, తెలంగాణకు సైతం న్యాయంగా రావాల్సిన నిధులను సక్రమంగా ఇవ్వాలని కేంద్ర ప్రభుత్వాన్ని తాము కోరుతున్నామని పొంగులేటి తెలిపారు. బీఆర్ఎస్ పార్టీ నామ మాత్రంగా కూడా మిగిలే ప్రసక్తేలేదని, గులాబీ పార్టీ పేకమేడలా కూలిపోతుందని.. వారే కూల్చుకుం టున్నారని మంత్రి పొంగులేటి సంచలన వ్యాఖ్యలు చేశారు. ప్రజలు అధికారం ఇచ్చే పరిపాలన మీద ఫోకస్ చేయాలని కానీ, ప్రతిపక్ష నేతలు, లాయర్లు, జడ్జీలు, సినీ సెలబ్రిటీలు, రియల్ ఎస్టేట్ సంబంధించిన వారి వ్యక్తిగత విషయాలు తెలుసుకునేందకు ఫోన్ ట్యాపింగ్ లాంటి అంశాలపై ఫోకస్ చేశారంటూ మండిపడ్డారు. వేలకోట్లతో నిర్మించినా కాళేశ్వరం ప్రాజెక్టులో భారీ అవినీతి జరిగిందని, త్వరలోనే బీఆర్ఎస్ ప్రభుత్వ అన్ని కుట్రల్ని ప్రజలకు అర్థమయ్యేలా చేస్తామన్నారు. బీఆర్ఎస్ పార్టీ చచ్చిన పాము అని, ఇంకా చంపాలని తాము అనుకోవడం లేదన్నారు. బీఆర్ఎస్ నేతలు అధికారంలో ఉన్నప్పుడు చేసిన పాపాలను దిగమింగు కోలేక చెప్పాల్సి వస్తుందన్నారు. ధరణి పేరుతో రైతులు, పేదల భూములు ఇష్టారాజ్యంగా దోచుకున్నారు. ధరణి చట్టాన్ని సవరించనున్నట్లు మంత్రి పొంగులేటి తెలిపారు. బీఆర్ఎస్ మంచి చేస్తే మంచి అని చెబుతాం, కానీ వారి చెడును కూడా ప్రజలకు చూపించాల్సిన బాధ్యత తమపై ఉందన్నారు. వేల కోట్ల ప్రజల సొమ్మును కేసీఆర్ ప్రభుత్వం దుర్వినియోగం



చేసిందని ఆరోపించారు. నాలుగు గోడల మధ్య కాంగ్రెస్ ప్రభుత్వం నిర్ణయాలు తీసుకోదని, తమది ప్రజా ప్రభుత్వం కనుక, వారి అభిప్రాయాలకు అనుగుణంగా పాలన చేస్తున్నట్లు పేర్కొన్నారు. తెలంగాణలో బీసీ జనగణన తర్వాతే పంచాయతీ ఎన్నికలు నిర్వహిస్తామని స్పష్టం చేశారు. తెలంగాణ ధనిక రాష్ట్రం అని బయటకి గొప్పలు చెప్పిన బీఆర్ఎస్ ప్రభుత్వం లక్ష కోట్లు అప్పులు ఎందుకు చేసిందని ప్రశ్నించారు. కేంద్ర ప్రభుత్వం సాయం అడిగితే నామోషీ అని మిషన్ భగీరథ లాంటి వాటికి గత ప్రభుత్వం నిధులు అడగలేదని చెప్పారు. తామెంతో చేశామని కేసీఆర్, హరీష్ రావు, కేటీఆర్‌లు గొప్పలు చెప్పిన మిషన్ భగీరథ పథకం నీళ్లు రాష్ట్రంలో ఇంకా 30 శాతం మందికి చేరలేదని పేర్కొన్నారు.

## ఆగివున్న లారీని ఢీకొన్న కారు

**ముగ్గురు ఇంజనీరింగ్ విద్యార్థుల దుర్మరణం**

**హైదరాబాద్,జూలై19(నమస్తే ఉదయం):**
హైదరాబాద్ దుండిగల్‌లో ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. ఓఆర్ఆర్ ఎగ్జిట్ 5 దగ్గర రోడ్డుపై ఆగి ఉన్న లారీని స్కోడా కారు ఢీ కొట్టింది. ఈ ఘటనలో వీఎన్ఆర్ కాలేజీకి చెందిన ముగ్గురు బీటెక్ విద్యార్థులు మృతి చెందారు. మరో ఇద్దరి పరిస్థితి విషమంగా ఉంది. కారు కుత్బుల్లాపూర్ నుంచి దుండిగల్ వెళ్తుండగా ఈ ప్రమాదం



జరిగింది. ఈ ఘట నతో కాసేపు రోడ్డుపై భారీగా ట్రాఫిక్ జామ్ అయ్యింది. కిలో మీటర్ల మేర వాహనాలు నిలిచి పోయాయి. ఘటనా స్థలానికి వచ్చిన పోలీసులు గాయపడిన వారిని స్థానిక మల్లారెడ్డి హస్పిటల్‌కు తరలించి ట్రాఫిక్ క్లియర్ చేశారు. మృత దేహాలను పోస్టు మార్టం కోసం ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. కారు అతి వేగమే ప్రమాదానికి కారణం అని తెలిపారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామన్నారు.

## పాతబస్తీ బోనాలకు పటిష్ట భద్రత

(మొదటి పేజీ తరువాయి)
సందర్శించారు. అనవాయితీగా వస్తున్న ఆయల శిఖర పూజ, ధ్వజారోహన కార్యక్రమాలలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా సీపీ కొత్తకోట శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ.. తెలంగాణ వేగంగా అభివృద్ధి చెందుతుందని ప్రజలందరు సుఖ సంతోషాలతో ఉండాలని దేవుని కోరుకున్నానని, శిఖర పూజలో పాల్గొనడం అదృష్టంగా భావిస్తున్నానన్నారు. అన్ని ప్రభుత్వ శాఖలను సమన్వయం చేసుకుంటూ భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కల్గకుండా తగిన చర్యలు తీసుకుంటున్నామన్నారు. ఈ సందర్భంగా ట్రాఫిక్, పోలీసు బందోబస్తు ఏర్పాట్లను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో సౌత్‌జోన్ డీసీపీ స్నేహ మెహ్రా ట్రాఫిక్ డీసీపీ ఆర్ వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## 8కోట్ల ఉద్యోగాల సృష్టి.. మరో ట్రాష్

(మొదటి పేజీ తరువాయి)
ఉటంకిస్తూ, ఎన్‌డిఎ ప్రభుత్వం సుస్థిరత, వృద్ధికి అధిక ప్రాధాన్యం ఇస్తున్నదని నొక్కిచెప్పారు.

చిన్న, పెద్ద స్థాయి మదుపరులు ఎన్‌డిఎ మూడవ హయాంను ఎంతో ఉత్సాహంతో స్వాగతించారని ఆయన తెలిపారు. 'నరేంద్ర మోడీజీ! ఉద్యోగాలపై ఒకదాని తరువాత ఒకటిగా అబద్దాలు చెబుతూ మీరు యువత పుండ్లపై కారం చల్లుతున్నారు' అని ఖర్గే 'ఎక్స్' పోస్ట్‌లో విమర్శించారు. 'అందుకే ఆర్‌బిఐ ప్రశ్నార్థక డేటాపై మిమ్మల్ని ప్రశ్నించాలని మేము అనుకుంటున్నాం/ మీరు పది సంవత్సరాల్లో 20 కోట్ల ఉద్యోగాలు వాగ్దానం చేసి 12 కోట్లకు పైగా ఉద్యోగాలను ఎందుకు పరిహరించారు?' అని ఖర్గే తన పోస్ట్‌లో పేర్కొన్నారు. ఆర్‌బిఐ నివేదికకు ఆధారమైన ప్రభుత్వ పిఎల్‌ఎఫ్‌ఎస్ డేటా ప్రకారం పని చేసే మహిళల్లో 37 శాతం మందికి వేతనాల చెల్లింపులు జరగలేదన్నది నిజం కాదా అని ఖర్గే అడిగారు.

## తెలుగు రాష్ట్రాల అధికారుల నిర్లక్ష్యం

(మొదటి పేజీ తరువాయి)
పూర్తిస్థాయిలో ఆధునికీకరణకు రూ.100 కోట్లతో ప్రతిపాదనలు రూపొందించారు. తెలంగాణ, ఏపీలు 15:85 నిష్పత్తిలో నిధులు కేటాయించాలని గోదావరి బోర్డు సమావేశాల్లో పలుమార్లు చర్చకు వచ్చింది. 2021 ఫిబ్రవరిలో రెండు రాష్ట్రాల జలవనరుల శాఖ అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలించారు. అయినా ముందడుగు పడలేదు. సంబంధిత దస్త్రాన్ని తెలంగాణ ప్రభుత్వం ఆమోదించినా, ఆంధ్రప్రదేశ్‌లోని అప్పటి వైకాపా సర్కారు పెడచెవిన పెట్టింది. గతేడాది తెలంగాణ ప్రభుత్వం రూ.2కోట్లతో కొత్త క్రస్ట్‌గేట్లను అమర్చింది. వాటికి ఏటా గ్రీజు పెట్టకపోవటం, గేట్లు సరిగ్గా ఉన్నాయా లేదో ముందస్తుగా పరిశీలించకపోవడంతో ఈ దుస్థితి దాపురించిందని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ ఏడాది మార్చి ఒకటిన జరిగిన బోర్డు సమావేశంలోనూ రెండు రాష్ట్రాలు ఉమ్మడి సమావేశం నిర్వహించి పెద్దవాగు ప్రాజెక్టు నిర్వహణపై తుది నిర్ణయం తీసుకోవాలని నిర్ణయించాయి. అంతలోనే వరదలకు ఆనకట్టకు గండిపడింది. తెలంగాణ, ఏపీల నుంచి గోదావరి బోర్డు పరిధిలోకి వచ్చిన ఉమ్మడి ప్రాజెక్టుల్లో ఇదొకటి. పశ్చిమగోదావరి జిల్లాలో పుట్టే పెద్దవాగు... భద్రాద్రి జిల్లాలోకి ప్రవేశించి... తిరిగి ఏపీలోకి వెళుతుంది. భద్రాద్రి జిల్లా అశ్వారావుపేట మండలం గుమ్మడివల్లిలో ఈ వాగుపై 1977–78లో నాటి సీఎం జలగం వెంగళరావు హయాంలో రూ.1.50 కోట్లతో మూడు క్రస్టు గేట్లు, రెండు తూములతో ప్రాజెక్టును నిర్మించారు. నీటి నిల్వ సామర్థ్యం 0.50 టీఎంసీలు. తెలంగాణలోని భద్రాద్రి జిల్లా పరిధిలో 2,700 ఎకరాల ఆయకట్టుకు, ఏపీలోని వేలేరుపాడు మండలానికి కుడి కాలువ, కుక్కునూరు మండలానికి ఎడమ కాలువ కింద నీళ్లు పారుతాయి. రెండు కాలువల కింద 13,300 ఎకరాల ఆయకట్టు ఉంది. ప్రాజెక్టు మూడు గేట్లలో ఒకటి పని చేయకపోవడంతో 1989లో కట్టకు భారీగండి పడింది. అప్పట్లో ఏపీలోని కమ్మరిగూడెం కొట్టుకుపోయింది. అల్లూరినగర్, ఒంటిబండ, వసంతవాడ గ్రామాలు దెబ్బతిన్నాయి. అప్పట్లో గండిపడిన చోటే క్రస్ట్ గేట్ల భాగం పక్కనే రమణక్కపేట వైపు మరోసారి గురువారం గండిపడింది. 1998లో అప్పటి మంత్రి తుమ్మల నాగేశ్వరరావు కృషితో రూ.15 కోట్లతో మరమ్మతు చేశారు.





## బోనాల పండుగను ఘనంగా నిర్వహించేందుకు
# ప్రతి ఒక్కరు సహకరించండి

**- వైస్ చైర్మన్ కొండకల్ల నరేందర్ రెడ్డి**

**రాజేంద్రనగర్, జులై 19(నమస్తే ఉదయం):**
తెలంగాణ సంస్కృతి సాంప్రదాయాల బోనాల పండుగను ఎంతో వైభవంగా నిర్వహించడానికి మణికొండ మునిసిపాలిటీ లోని ప్రతి ఒక్కరు సహకరించాలని మణికొండ మున్సిపాలిటీ వైస్ చైర్మన్ కొండకల నరేందర్ రెడ్డి తెలిపారు. శుక్రవారం మణికొండ మున్సిపాలిటీ పరిధి 13వ వార్డులోని పోచమ్మ దేవాలయాన్ని సందర్శించడం జరిగిందని మణికొండ మున్సిపాలిటీ వైస్ చైర్మన్ కొండకల నరేందర్ రెడ్డి అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ఈనెల 28వ ఆదివారం జరగబోయే బోనాల పండుగను దృష్టిలో ఉంచుకొని దేవాలయం వద్ద నిర్వహిస్తున్న అభివృద్ధి పనులను పరిశీలించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో మణికొండ దేవాలయ కమిటీ చైర్మన్ సి రాజేందర్ గౌడ్, సి బీరప్ప, నవ జ్యోతి యువజన సంఘం అధ్యక్షులు రవికాంత్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# రైతులకు లక్షల రుణమాఫీ హర్షణీయం

**- కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు తొంట అశోక్**

**రాజేంద్రనగర్, జులై 19(నమస్తే ఉదయం):**



తెలంగాణ రాష్ట్రంలోని రైతులకు రెండు లక్షల రుణమాఫీ హర్షనీయమని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు తొంట అశోక్ అన్నారు. 2023 ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలల్లో భాగంగా గురువారం తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు రెండు లక్ష రూపాయల రుణ మాఫీలో భాగంగా రైతుల ఖాతాలో లక్ష రూపాయలు రుణమాఫీ డబ్బులు జమ చేసినందున తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి రైతులు ఋణపడి ఉంటారన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం ఇచ్చిన సోనియాగాంధీకి తెలంగాణ రైతులు ఆవేదన తెలవాలని అందుకే రైతులు పంట పెట్టుబడి కోసం బ్యాంకులలో తీసుకున్న రుణాలు తీర్చేందుకు సోనియా గాంధీ సీఎం రేవంత్ రెడ్డి తెలంగాణ రైతుల ఖాతాలలో రెండు లక్షల రుణమాఫీలో భాగంగా మొదటి విడతగా లక్ష రూపాయలు గురువారం రైతు ఖాతాలలో జమ చేసినందుకు కృతజ్ఞతలు తెలిపారు. తెలంగాణ రైతులు పంట కోసం తీసుకున్న రుణాలు మాఫీ చేసిన దానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి కృతజ్ఞతలు చెప్పారు.

## రామకృష్ణాపురం గ్రామంలో
# పీర్ల జాతుల వేడుకలు

**జకొత్త కోట, జూలై19(నమస్తే ఉదయం):**
కొత్తకోట మండలం రామకృష్ణాపురం గ్రామంలో పది రోజులు నిష్ట నియమాలతో మొహరం వేడుకలు ముగిశాయి. శుక్రవారం పూలు బుక్క, మాలిజాలతో గ్రామ



భక్తులు గ్రామ ప్రజలు ముజావర్ల సమక్షంలో మసీద్‌ల దగ్గర ముగింపు వేడుకలు జార్తుల పండగ ఘనంగా నిర్వహించారు.

# ఓకేసారి రుణమాఫీ హర్షణీయం

**- కాంగ్రెస్ ఎస్టీ సెల్ అధ్యక్షుడు గణేష్ నాయక్**

**శంషాబాద్, జూలై 19( నమస్తే ఉదయం):**
భారతదేశ చరిత్రలో కనివిని ఎరుగని విధంగా ఒకే దఫా రెండు లక్షల రూపాయల రైతుల రుణాలు మాఫీ చేయడం చారిత్రాత్మకమైన విషయమని శంషాబాద్ మండల కాంగ్రెస్ పార్టీ ఎస్టీ సెల్ అధ్యక్షుడు గణేష్ నాయక్ పేర్కొన్నారు. శుక్రవారం శంషాబాద్ మండలంలోని పెద్ద తూప్రా గ్రామములోని మహాత్మా గాంధీ విగ్రహం వద్ద ఏర్పాటుచేసిన సీఎం రేవంత్ రెడ్డి చిత్రపటానికి ఆయన పాలాభిషేకం నిర్వహించారు. గతంలో ఉన్న టిఆర్ఎస్ ప్రభుత్వం రైతులకు మాయమాటలు చెప్పి ఓటు బ్యాంకుగా




వాడుకున్నదని 2 లక్షల రూపాయల రుణమాఫీ చేస్తామని ఆశ చూపి పబ్బం గడుపుకున్నదని అన్నారు. అందుకే గత ఎన్నికల్లో రైతులు ఏకతాటిపైకి వచ్చి కాంగ్రెస్ పార్టీని గెలిపించారని గణేష్ నాయక్ పేర్కొన్నారు. రైతు రుణమాఫీ చేస్తూ ముఖ్యమంత్రి కేసీఆర్ తీసుకున్న నిర్ణయాన్ని ఆశిస్తూ ఆయన చిత్రపటానికి పాలాభిషేకం చేసినట్లు ఆయన వివరించారు.

ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ అస్లీ రాములు నాయక్. మాజీ ఉప సర్పంచ్ సాత్విక్ నాయక్. పంచాయతీ సభ్యుడు సురేష్ గౌడ్. మహమ్మద్ గౌస్. అంజి యాదవ్. శ్రీను నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## బోనాల ఉత్సవాలకు
# ఆలయాల వద్ద ఏర్పాటు చేయండి

**పారిశుద్ధ్యం, వీధి దీపాలు పనులు చేపట్టండి:కార్పొరేటర్ తోకల శ్రీనివాస్ రెడ్డి**

**రాజేంద్రనగర్, జూలై19(నమస్తే ఉదయం):**
ఆషాడ మాసంలో ప్రజలు భక్తిశ్రద్ధలతో జరుపుకునే బోనాల ఉత్సవాలకు ఆయా ప్రాంతాలలో ఆలయాల వద్ద జిహెచ్ఎంసి అధికారులు ఏర్పాట్లు పూర్తి చేయాలని రాజేంద్ర నగర్ నియోజక వర్గం బిజెపి ఇన్చార్జ్, మైలర్ దేవ్ పల్లి డివిజన్ కార్పొరేటర్ తోకల శ్రీనివాస్ రెడ్డి అధికారులకు శుక్రవారం డివిజన్ పరిధిలోని మైలర్ దేవ్ పల్లి దుర్గా మాత దేవాలయం, రాజీవ్ గృహకల్ప భవన సముదాయం మైసమ్మ దేవాలయం, పల్లె చెరువు మైసమ్మ దేవాలయం, పల్లె చెరువు పోచమ్మ ఆలయాలను బోనాల పండుగ సందర్భంగా బలరామ కృష్ణ భక్త భజన మండలి కమిటీ సభ్యులతో కలసి రాజేంద్ర నగర్ నియోజక వర్గ బిజెపి కంటెస్టెంట్ ఎమ్మెల్యే అభ్యర్థి, డివిజన్ కార్పొరేటర్ తోకల శ్రీనివాస్ రెడ్డి , జిహెచ్ఎంసి అధికారులతో, బస్తీ వాసులతో కలసి మౌలిక సదుపాయాల కొసం పర్యవేక్షించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ తోకల శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ... ఆలయాల వద్ద సీసీ రోడ్డు, రోడ్డు ప్యాచ్ వర్క్స్ అలాగే వర్ష కాలాన్ని దృష్టిలో ఉంచుకొని కాలినడకన దేవాలయానికి వచ్చే భక్తులకు, ప్రజలకు, ఇబ్బంది కలగకుండా అధికారులు తగిన వసతులు కల్పించాలని సూచించారు. బోనాల పండుగ ఉత్సవాలు దృష్ట్యా అభివృద్ధి పనులలో ఎక్కడ కూడా పనులను నాణ్యత ప్రమాణాలు లోపించకుండా నిర్ణీత సమయం లో అభివృద్ధి పనులను పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకొని రావాలన్నారు. పారిశుద్ధ్యం, వీధి దీపాల మరమ్మత్తులను త్వరితగతిన పూర్తి చేయాలని కార్పొరేటర్ తోకల శ్రీనివాసరెడ్డి అధికారులను ఆదేశించారు.

బోనాల పండుగను ప్రజలందరు శాంతియుత వాతావరణంలో బోనాల పండుగ ఉత్సవాలు ఆనందంగా జరుపు



కోవాలని కార్పొరేటర్ తోకల శ్రీనివాస్ రెడ్డి ఆకాంక్షించారు.

ఈ కార్యక్రమంలో బలరామ కృష్ణ భక్త భజన మండలి సభ్యులు అక్కెం కృష్ణ, కె అనిల్ ముదిరాజ్, రావుల భాస్కర్, ఆడికే జనార్ధన్, అక్కెం చిన్న జంగ్లయ్య, దేవులపల్లి దాస్, మణికంఠ, పాండు యాదవ్, మధుసూదన్ రెడ్డి, శ్రీకాంత్ రెడ్డి, జిహెచ్ఎంసి అసిస్టెంట్ ఇంజనీర్ నరసింహ మూర్తి, వర్క్ ఇన్స్పెక్టర్ భను, హరీష్, ఎలక్ట్రికల్ డిపార్ట్మెంట్ సురేందర్, బస్తీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రతిపక్షాలను అణచివేయడం కోసమే
# బీజేపీ కుట్ర రాజకీయాలు : ఆప్ ఎమ్మెల్యే దిలీప్ పాండే

**శంషాబాద్, జూలై 19(నమస్తే ఉదయం):**
కేంద్రంలో అధికారంలో ఉన్న భారతీయ జనతా పార్టీ ప్రతిపక్ష పార్టీలను అణిచివేయడం కోసం కుట్ర రాజకీయాలకు పాల్పడుతున్నదని దేశంలో వేగంగా ఎదుగుతున్న ఆమ్ ఆద్మీ పార్టీ తోపాటు ప్రతిపక్ష పార్టీల అణిచివేత కోసమే బీజేపీ ప్రతీకార రాజకీయాలు చేస్తుందని ఆమ్ ఆద్మీ పార్టీ ఢిల్లీ ఎమ్మెల్యే, అసెంబ్లీ చీఫ్ విప్, తెలంగాణ రాష్ట్ర ఇంచార్జి దిలీప్ పాండే ఆరోపించారు. తెలంగాణ రాష్ట్ర ఇంచార్జి గా ఇటీవలే నియమితులైన దిలీప్ పాండే మూడు రోజుల పర్యటనలో భాగంగా తొలిసారి రాష్ట్రానికి శుక్రవారం విచ్చేశారు. ఈ సందర్భంగా ఆమ్ ఆద్మీ పార్టీ తెలంగాణ రాష్ట్ర కన్వీనర్ డాక్టర్ దిడ్డి సుధాకర్ ఆధ్వర్యంలో శంషాబాద్ అంతర్జాతీయ విమానాశ్రయంలో ఆయనకు ఘనంగా స్వాగతం పలికారు, పెద్ద చిన్న తరలివచ్చిన నాయకులు కార్యకర్తలు ఆయనకు పుష్పగుచ్చా మీ అందజేసి నినాదాలు చేశారు. ఆయనకు స్వాగతం పలికిన వారిలో కోర్ కమిటీ సభ్యులు బుర్రా రాములు గౌడ్, మహిళా విభాగం అధ్యక్షురాలు హేమ జిల్లోజు, ప్రధాన కార్యదర్శి నర్సింగ్ యమునా గౌడ్, అధికార ప్రతినిధి జావీద్ షరీఫ్, దివ్యంగా కమిటీ అధ్యక్షులు దర్శనం రమేష్, యువజన నాయకులు పవార్, సోహైల్, ఎస్.ఎస్. రెడ్డి, శివాజి తదితరులు ఉన్నారు. హైదరాబాద్ శంషాబాద్ విమానాశ్రయంలో ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా మీడియా నుద్దేశించి దిలీప్ పాండే మాట్లాడుతూ సాక్ష్యాలు లేని కేసుల్లో ఇరికించి ఆప్



జాతీయ కన్వీనర్ అరవింద్ కేజ్రీవాల్ ను జైలు లో పెట్టి ఢిల్లీ రాష్ట్ర ప్రభుత్వాన్ని బర్తరఫ్ చేసేందుకు మోదీ ప్రభుత్వం తీవ్ర ప్రయత్నాలు చేస్తోందని మండిపడ్డారు. ఈడి, సీబీఐ దాడులతో ఆప్ ను భయపెట్టి నిజాయితీ రాజకీయాలను ఆపాలని ప్రధాని మోదీ ప్రయత్నిస్తున్నారని, ప్రజలు నిజంతో ఉన్నారని, బీజేపీ కుట్రలు సాగనివ్వరని, తరిమి తరిమి కొడుతారని దిలీప్ పాండే హెచ్చరించారు.

తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఆప్ సంస్థాగత నిర్మాణాన్ని వేగవంతం చేయడంతోపాటు జిల్లాలవారీగా మూలస్థాయి నుండి బలోపితం చేయదని ప్రణాళిక రూపొందించామని తెలిపారు.

# నేడు విద్యుత్ లేని ప్రాంతాలు

**రాజేంద్రనగర్, జూలై19(నమస్తే ఉదయం):**
గగన్ పహాడ్ విద్యుత్ సెక్షన్ పరిధిలోని కాటేదాన్ సబ్ స్టేషన్ గంగోత్రి విద్యుత్ ఫీడర్ పరిధిలో శనివారం వివిధ పనులను విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని సెక్షన్ అసిస్టెంట్ ఇంజనీర్ జుబేరుద్దీన్ తెలిపారు. శనివారం మధ్యాహ్నం ఒంటిగంట నుండి ఒకటిన్నర వరకు గంగోత్రి పారిశ్రామిక ప్రాంతం, అమ్మ గార్డెన్, టి ఎన్జీవోస్ కాలనీ, శమా టెంట్ హౌస్ ,బాబా టెంట్ హౌస్ ,పయనీరు స్కూల్ ప్రాంతాలలో విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని ఆయన పేర్కొన్నారు. విద్యుత్ వినియోగదారులు ఈ అంతరాయానికి సహకరించాలని ఆయన కోరారు.

### శివరాంపల్లి సెక్షన్‌లో...

శివరాంపల్లి విద్యుత్ సెక్షన్ పరిధిలోని వ్యవసాయ విశ్వవిద్యాలయం విద్యుత్ ఫీడర్ పరిధిలో శనివారం మధ్యాహ్నం 11 గంటల నుండి12 గంటల వరకు గోల్డెన్ సిటీ, డైమండ్ సిటీ, బెస్ట్ ప్రైస్ ,కాందారి హిల్స్, శ్రీదేవి హౌసింగ్ కాలనీ, భవాని కాలనీ విద్యుత్ ఫీడర్ పరిధిలో మధ్యాహ్నం 12 గంటల నుండి 12:30 వరకు భవాని కాలనీ, ప్రేమావతి పేట, 285 పిల్లర్ నెంబర్ వరకు, రాఘవేంద్ర కాలనీ విద్యుత్ ఫీడర్ పరిధిలో మధ్యాహ్నం 12:30 నుండి 1:00 వరకు రాఘవేంద్ర, కాలనీ కింగ్స్ కాలనీ, చింతల్ మెట్ విద్యుత్ పీటర్ పరిధిలో మధ్యాహ్నం ఒంటిగంట నుండి ఒకటిన్నర వరకు వాదేహి సులేమాన్ నగర్, అక్బర్ హిల్స్, బాసిత్ బాబా నగర్ విద్యుత్ ఫీడర్ పరిధిలో మధ్యాహ్నం ఒకటిన్నర నుండి రెండు గంటల వరకు విద్యుత్ సరఫరా లో అంతరాయం ఉంటుంది అని సెక్షన్ అసిస్టెంట్ ఇంజనీర్ హరినాథ చారి తెలిపారు

### కాటేదాన్ సెక్షన్ పరిధిలో...

కాటేడాన్ విద్యుత్ సబ్ స్టేషన్ పరిధిలో శనివారం వివిధ మరమ్మత్తుల నిమిత్తం మధ్యాహ్నం ఒంటిగంట నుండి ఒకటిన్నర వరకు గంగోత్రి విద్యుత్ ఫీడర్ లేన్, గణేష్ నగర్ అమ్మ గార్డెన్ పయనీర్ పాఠశా ల బాబా టెంట్ హౌస్, కాటేదాని పారిశ్రామిక వాడ ప్రాంతాలలో విద్యుత్ సరఫరాల అంతరాయం ఉంటుందని సెక్షన్ అసిస్టెంట్ ఇంజనీర్ ప్రవీణ్ తెలిపారు. విద్యుత్ వినియోగదారులు ఈ అంతరానికి సహకరించాలని ఆయన కోరారు.

### శంషాబాద్‌లో...

శంషాబాద్ విద్యుత్ సబ్స్టేషన్ పరిధిలో శనివారం ఉదయం 10:00 నుండి 10 45 వరకు సిద్దుల గుట్ట కమాన్, ఎయిర్పోర్ట్ కాలనీ, ఫోర్ట్ గ్రాండ్, కొత్వాల్ గూడ గ్రామం, ఆర్ బి నగర్, హుడా కాలనీ, ఆర్ జి ఐ పోలీస్ స్టేషన్, సిద్ధాంతి, నక్షత్ర, శంషాబాద్ ప్రాంతాలు ఉదయం 11 గంటల నుండి 11:45 వరకు మధురానగర్ గొల్లపల్లి విద్యుత్ ఫీడర్ పరిధిలో మధురానగర్ ఆదర్శనగర్ శ్రీనివాస కాలనీ గొల్లపల్లి, చిన్న గోల్కొండ విద్యుత్ ఫీడర్ పరిధిలో మధ్యాహ్నం 12:30 నుండి 1:00 వరకు రషీద్ గూడ, హమీదుల్లా నగర్, పోశెట్టి గూడ, పెద్ద గోల్కొండ ప్రాంతాలలో విద్యుత్ సరఫరా లో అంతరాయం ఉంటుందని సెక్షన్ అసిస్టెంట్ ఇంజనీర్ భాష తెలిపారు విద్యుత్ వినియోగదారులు ఈ విషయాన్ని గమనించాలని ఆయన కోరారు.

### కిస్మత్‌పూర్‌లో...

కిస్మత్ పూర్ విద్యుత్ సబ్ స్టేషన్ పరిధిలో శనివారం ఉదయం 11 గంటల నుండి 11:30 వరకు రాక్ చర్చ్ విద్యుత్ ఫీడర్ పరిధిలో గల ప్రాంతాలైన శ్రీ సాయి కాలనీ, గవర్నమెంట్ స్కూల్, రాఘవేంద్ర కాలనీ, ఫైన్ ఆర్ట్స్ కాలనీ, ఎన్ఆర్ఐ



టౌన్షిప్, రాధా రియాలిటీ, వివేకానంద కాలనీ, యాదాద్రి కాలనీ, ఓం నగర్ కాలనీ, ఎస్ ఎం ఎంక్లె వ్, సిఎల్ విల్లాస్, పూజా విల్లాస్, రాక్ చర్చ్, కృతి విల్లాస్ లలో వివిధ విద్యుత్ పనుల కోసం సరఫరాల అంతరాయం ఉంటుందని సెక్షన్ ఇంచార్జ్ అసిస్టెంట్ ఇంజనీర్ శ్రీనివాస్ తెలిపారు

### హిమాయత్ సాగర్ సెక్షన్ పరిధిలో...

గంధం గూడ విద్యుత్ సబ్స్టేషన్ హైదర్ షా కోర్టు విద్యుత్ ఫీడర్ పరిధిలో శనివారం ఉదయం 11 నుండి 11:30 వరకు వెంకటేశ్వర కాలనీ, డైమండ్ వ్యాలీ, ప్రశాంత్ నగర్, తిరుమల గార్డెన్, రాధా రీట్స్ ఫేస్ -2, పావని హార్మోనీ విల్లాస్, బచ్పన్ స్కూల్, పద్మశ్రీ హిల్స్ ప్రధాన రహదారి, 11:30 నుండి 12 గంటల వరకు స్నేహిత విద్యుత్ ఫీడర్ పరిధిలో స్నేహిత హిల్స్ ఫేస్-1,2, మధ్యాహ్నం 12 గంటల నుండి 12:30 వరకు మిలిటరీ విద్యుత్ ఫీడర్ పరిధిలో మ్యాప్లే టౌన్, విశ్వాస్ టౌన్, పి అండ్ టీ కాలనీ విద్యుత్ ఫ్రీడమ్ పరిధిలో టి అండ్ టి కాలనీ, ఏబిసిడి, స్పెషల్ బ్లాక్స్, సన్ సిటీ కీర్తి రిచ్మండ్ విల్లాస్ ల పరిధిలో వివిధ మరమ్మత్తుల నిమిత్తం విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని హిమాయత్ సాగర్ సెక్షన్ అసిస్టెంట్ ఇంజనీర్ శ్రీనివాస్ తెలిపారు విద్యుత్ వినియోగదారులు ఈ అంతరాయానికి సహకరించాలని ఆయన కోరారు.

### నార్సింగి విద్యుత్ ఫీడర్ పరిధిలో...

నార్సింగి విద్యుత్ ఫీడర్, వాసవి విద్యుత్ ఫీడర్, అక్షయపాత్ర విద్యుత్ ఫీడర్ పరిధిలో శనివారం వివిధ పనుల నిమిత్తం విద్యుత్ సరఫరా లో ఉదయం 11:00 నుండి 11:30 వరకు బృందావన్ కాలనీ, ఎన్సిసి అర్బ న్, వెస్టిండ్ మెడోస్, కోకాపేట్, వెరిటేక్స్ ఫినా చే, వైయస్సార్ కాలనీ, పాషా కాలనీ, అలిచ్పూర్, వెంకటేశ్వర కాలనీ పరిసర ప్రాంతాలు, ఇబ్రహీం భాగు విద్యుత్ సబ్స్టేషన్ పరిధిలోని మిలిటరీ విద్యుత్ ఫీడర్ పరిధిలో శనివారంఉదయం 11:30 నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు రాందేవ్ కూడా నెక్నాపూర్, ఫెయిర్ ఫీల్డ్ కాలనీ, ఇవేవీ కాలనీ, వన్ మోర్ నగర్ ,పయనీర్ ఎస్టేట్, కోకాపేట్ విద్యుత్ సబ్స్టేషన్ పరిధిలోని శాంతినగర్ విద్యుత్ ఫీడర్ పరిధిలో మధ్యాహ్నం 12 గంటల నుండి 12:30 వరకు కోకాపేట్ 60 యాడ్స్, శాంతినగర్, నియో ఫోన్స్, మూవీ టవర్, పరిసర ప్రాంతాలు, వివేకానంద నగర్ విద్యుత్ ఫీడర్ , బాలాజీ నగర్, నీవు నార్సింగి విద్యుత్ ఫీడర్ పరిధిలో మధ్యాహ్నం ఒంటిగంట నుండి 1:30 వరకు వివేకానంద నగర్ నార్సింగి మంచిరేవుల బాలాజీ నగర్ నార్సింగి హైట్స్ గ్రీన్ ల్యాండ్స్ పరిసర ప్రాంతాలు, బాబు ఖాన్ విద్యుత్ ఫీడర్ పరిధిలో మధ్యాహ్నం ఒకటిన్నర నుండి రెండు గంటల వరకు కోకాపేట్ 250యాడ్స్, బాబు ఖా న్ విల్లాస్, ఘర్, మూవీ టవర్ రోడ్, పరిసర ప్రాంతాలలో విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని సెక్షన్ అసిస్టెంట్ ఇంజనీర్ సందీప్ రెడ్డి తెలిపారు. విద్యుత్ వినియోగదారులు ఈ అంతరాయానికి సహకరించగలరని ఆయన కోరారు.

### మైలార్ దేవుపల్లి సెక్షన్‌లో...

మైలర్ దేవుపల్లి విద్యుత్ సెక్షన్ పరిధిలో వివిధ మరవతల నిమిత్తం శనివారం ఉదయం 11:00 నుండి 11:30 వరకు అరహం కహర్, చేతన్ ప్లాస్టిక్, బాబు రెడ్డి నగర్, సిగ్నేచర్ వెంచర్, 11:30 నుండి 12 గంటల వరకు మైలార్దేవ్పల్లి విద్యుత్ ఫీడర్ పరిధిలో బృందావన్ కాలనీ ప్రగతి కాలనీ మోడల్స్ కాలనీ, ఉదంగడ్డ, మధ్యాహ్నం 12 గంటల నుండి 12:30 వరకు జహంగీర్ బాధ్ విద్యుత్ ఫీడర్ పరిధిలో క్రిస్టల్ టౌన్ ఫర్హాన్, మిల్లత్ నగర్ నూరి నగర్, మధ్యాహ్నం 12:30 నుండి 1:00 వరకు రెహమత్ కాలనీ విద్యుత్ ఫీడర్ పరిధిలో క్రిస్టల్ టౌన్ రెహమత్ కాలనీ,హశామాబాద్, దస్తగిరి నగర్, మధ్యాహ్నం ఒంటిగంట నుండి రెండు గంటల వరకు రీగల్ గార్డెన్ విద్యుత్ ఫీడర్ పరిధిలో పల్లె చెరువు సుభాన్ కాలనీ తమిళ బస్తి, మిలాన్ కాలనీ ఐయాసా కాలనీ ధరలో విద్యుత్ సరఫరాలు అంతరాయం ఉంటుందని సెక్షన్ అసిస్టెంట్ ఇంజనీర్ శ్రీనివాస్ తెలిపారు. విద్యుత్ వినియోగదారులు ఈ అంతరాయానికి సహకరించగలరని ఆయన కోరారు.



పాఠశాల భవనంలో మందు బాటిళ్లు పడి ఉన్న దృశ్యం

## మందుబాబులకు అడ్డాగా పాఠశాల

**గద్వాల(కేటిదొడ్డి),జూలై 19(నమస్తే ఉదయం):**
మండల పరిధిలోని గువ్వలదిన్నె ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల మద్యం బాబులకు అడ్డాగా మారింది. చీకటి పడితే చాలు మందుబాబులు పాఠశాల గదుల్లో, కాంపౌండ్‌లో కూర్చుని దర్జాగా మద్యం తాగుతున్నారు. తాగిన తరువాత ఖాళీ సీసాలను అక్కడే వదిలేసి వెళు తున్నారు. పాఠశాల ప్రాంగణం అంతా ఖాళీ సీసాల పెంకులతో నిండిపోతున్నది. శుక్రవారం పాఠశాల విద్యార్థులు, ఉపాధ్యాయులు వచ్చేసరికి కాంపౌండ్‌లో తాగిపడేసిన మద్యం సీసాలను చూసి ఆందోళన చెందుతున్నారు. చేసేది లేక వారే శుభ్రం చేసుకొని తరగతులు నిర్వహిస్తున్నారు. అధికారులు, పోలీసులు మందుబాబుల ఆగడాలకు కళ్లెం వేయాలని ప్రజలు కోరుతున్నారు.

## 24 గంటలు వెలుగుతున్న వీధి దీపాలు

### వృధా అవుతున్న విద్యుత్‌ను ఆదా చేయాలని కమిషనర్ ను కోరిన పరమేష్ గౌడ్

**శంషాబాద్, జూలై 19(నమస్తే ఉదయం):**
శంషాబాద్ మున్సిపల్ పరిధిలోని తొందుపల్లి, ఊట్‌పల్లి 10,11.12వ వార్డులలో వీధి దీపాలు 24 గంటలు వెలుగుతున్నాయని శంషాబాద్ మున్సిపల్ బిజెపి నాయకుడు కొండ




పరమేష్ గౌడ్ కమిషనర్ సుమన్ రావును కలిసి ఫిర్యాదు చేశారు. దీనివలన ఎంతో విలువైన విద్యుత్తు వృధా అవుతున్నదని తెలిపారు. కమిషనర్ వెంటనే జోక్యం చేసుకొని విద్యుత్తును ఆదా చేసేందుకు ఖాన్ ఆఫ్ స్విచ్లు ఏర్పాటు చేయాలని సూచించారు. కమిషనర్ ను కలిసిన వారిలో బీజేపీ సినియర్ నాయకులు కొండ పరమేశ్ గౌడ్. కోడురి సురేందర్. దామోదర్ గౌడ్ తదితరులు ఉన్నారు.

## శంషాబాద్ డిసిపి రాజేష్‌ను కలిసిన చిటికెల వెంకటయ్య

**శంషాబాద్, జూలై 19(నమస్తే ఉదయం):**
సైబరాబాద్ పోలీస్ కమిషనరేట్ పరిధిలోని శంషాబాద్ డిసిపిగా ఇటీవల బాధ్యతలు స్వీకరించిన డీసీపీ రాజేష్ ను శంషాబాద్ మండల భారతీయ జనతా పార్టీ అధ్యక్షుడు. పెద్ద




తూప్రా మాజీ సర్పంచ్ చిటికెల వెంకటయ్య శుక్రవారం మర్యాదపూర్వకంగా కలుసు కున్నారు. డిసిపి రాజేష్ ను కలిసి పుష్పగుచ్చాన్ని అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. రాబోయే బోనాల వేడుకల సందర్భంగా సమస్యాత్మక ప్రాంతాలను గుర్తించి తగిన ఏర్పాట్లు చేయాలని ఆయన కోరారు.

## డ్రోన్‌తో దోమలకు చెక్

### లార్వాపై రసాయనాల పిచికారి

**రాజేంద్రనగర్, జూలై19(నమస్తే ఉదయం):**
దోమల నివారణకు మున్సిపల్ అధికారులు ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం ఉపయోగిస్తున్నారు. డ్రోన్ ద్వారా దోమలకు చెక్ పెట్టడానికి చర్యలు చేపడుతున్నారు. అత్తాపూర్ వద్ద మూసీ నదిలో శుక్రవారం డ్రోన్ సహకారం తో యాంటీ లార్వా ఆపరేషన్ చేశారు. ఈ సందర్భంగా రాజేంద్రనగర్ సర్కిల్ డిప్యూటీ కమిషనర్ కె రవి కుమార్ మాట్లాడుతూ, దోమల నివారణకు యుద్ధ ప్రాతిపదికన చర్యలు తీసుకుంటున్నామన్నారు. శుక్రవారం ఉదయం ఆయన మూసీ నదిలో అత్తాపూర్ కార్పొరేటర్ సంగీత గౌరీ శంకర్ ఆధ్వర్యంలో యాంటీ లార్వా ముందును డ్రోన్ ద్వారా పిచికారీ చేయించారు. ఈ కార్యక్రమాన్ని ప్రారంభించిన డిప్యూటీ కమిషనర్ రవికుమార్ మాట్లాడుతూ.. రాజేంద్రనగర్ సర్కిల్ పరిధిలో దోమల నివారణకు అన్ని చర్యలు తీసుకుంటున్నామన్నారు. ప్రతిఒక్కరు తమ ఇళ్ల ఆవరణలో అపరిశుభ్రత చోటుచేసుకోకుండా ప్రజలు తగిన చర్యలు తీసుకోవాలని సూచించారు. జిహెచ్ఎంసి అధికారులకు ప్రజలు సహకరించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో సామాజిక కార్యకర్త మేడం మధు , లక్ష్మీ నగర్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు షిరి నవీన్ , దాసరి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



మూసీలో రసాయనాలు ను పిచికారీ చేయడానికి సిద్ధంగా ఉంచిన డ్రోన్



పదవి విరమణ చేసిన పరమేశ్వర్ రెడ్డి దంపతులను సన్మానిస్తున్న ఎంపీ డీకే అరుణ



పరమేశ్వర్ రెడ్డి పదవి విరమణ సన్మాన కార్యక్రమంలో మాట్లాడుతున్న ఎంపీ డీకే అరుణ

# విద్యారంగంలో పరమేశ్వర్ రెడ్డి సేవలు మరువలేనివి: పాలమూరు ఎంపీ డీకే అరుణ

**గద్వాల బృందావన్ గార్డెన్స్‌లో ఘనంగా పూడూరు జెడ్ పి హెచ్ ఎస్ ప్రధానోపాధ్యాయులు, పీఆర్టీయు జిల్లా నాయకులు పరమేశ్వర్ రెడ్డి పదవి విరమణ సభ**

**ముఖ్య అతిథిగా పాల్గొన్న మహబూబ్ నగర్ ఎంపీ డీకే. అరుణ, టీచర్స్ ఎమ్మెల్సీ రఘోత్తం రెడ్డి, మాజీ ఎమ్మెల్సీ పూల రవీందర్**

**పరమేశ్వర్ రెడ్డి శేష జీవితం మరింత సుఖంగా ఉండాలి: ఎంపీ డీకే అరుణ**

**గద్వాల జిల్లా ప్రతినిధి, జూలై 19(నమస్తే ఉదయం):**
ఉపాధ్యాయుల సమస్యలను కేంద్రం పెద్దల దృష్టికి తీసుకెళ్లి పరిష్కారం కోసం కృషి చేస్తాను అని మహబూబ్ నగర్ ఎంపీ డీకే అరుణ భరోసాను ఇచ్చారు. శుక్రవారం గద్వాలలోని బృందావన్ గార్డెన్స్ లో నిర్వహించిన పీఆర్టీయు జిల్లా నాయకులు, పూడూరు జెడ్పీహెచ్ఎస్ గేజిటెడ్ హెడ్ మాస్టర్ పరమేశ్వర్ రెడ్డి పదవి విరమణ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా ఆమె పాల్గొన్నారు.

పరమేశ్వర్ రెడ్డి దంపతులకు సన్మానంలి

పదవీవిరమణ పొందుతున్న పరమేశ్వర్ రెడ్డి దంపతులను ఈ సందర్భంగా సన్మానించారు. అనంతరం ఎంపీ డీకే అరుణ మాట్లాడుతూ... విద్యారంగంలో, ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారంలో పరమేశ్వర్ రెడ్డి సేవలను కొనియడారు. ఉపాధ్యాయుల ప్రధాన సమస్య ఇన్కమ్ టాక్స్ తగ్గింపును కేంద్ర పెద్దల దృష్టికి తీసుకెళ్తానని అన్నారు ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారంలో నా వంతు కృషి తప్పక ఉంటుందన్నారు.

పరమేశ్వర్ రెడ్డి కోసమే ఇవాళ గద్వాల కు వచ్చాను. నేను వచ్చే వరకు రిటైర్మెంట్ ఫంక్షన్ ఉపాధ్యాయుల సమస్యల కోసం ఇప్పటికీ కట్టుబడి ఉంటానన్ని తెలిపారు. వెనుకబడిన గద్వాలజిల్లా గట్టులో అక్షరాస్యత సాధించామని, మహిళా డిగ్రీ, ఇంటర్, ఇతర కాలేజీలు ఏర్పాటు చేసుకున్నట్లు పేర్కొన్నారు. యూనియన్ లకు అతీతంగా విద్యారంగ సమస్యలు పరిష్కరించుకోవడం జరిగిం దనారు.

గతంలో నేను మంత్రిగా జిల్లాలో ప్రతి సమస్యను పరిష్కరించడం జరిగిందన్నారు. మహబూబ్ నగర్‌లో నన్ను ఓటమికి కుట్రలు చేసినప్పటికీ ప్రజలు నాకు అండగా నిలిచారన్నారు. ఎన్ని రకాలుగా ప్రజలను కాంగ్రెస్ మభ్యపెట్టినా నా గెలుపును కాంగ్రెస్ ఆపలేకపోయారన్నారు.అరుణమ్మ ఉంటేనే పాలమూరు అభివృద్ధి సాధ్యం అని ప్రజలు నమ్మారని, మూడో సారి సీఎం ఇలాఖాలో గెలిచి చరిత్ర సృష్టించామన్నారు. తన గెలుపు పై అందరిలో ఐపీల్ 20 20ల నడిచిందన్నారు. ఘనంగా సన్మానించారు. పదవీ విరమణ తర్వాత పరమేశ్వర్ రెడ్డి శేష జీవితం సుఖంగా ఉండాలని ఆమె ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పిఆర్‌టియు నేతలు, ఉపాధ్యాయ సంఘాల నాయకులు, తదితరులు పాల్గొన్నారు.



## ఔషధ మొక్కల పెంపకంతో సంపూర్ణ ఆరోగ్యం: విశ్వేశ్వరరావు

**హయత్ నగర్, జూలై19(నమస్తే ఉదయం):**
జిల్లాలోని హయత్ నగర్ మండలం సాహెబ్ నగర్ జిల్లా పరిషత్ పాఠశాలలో స్కూల్ ఎర్త్ క్లబ్ - యంగ్ ఎర్త్ లీడర్ ప్రోగ్రామ్‌లో భాగంగా కౌన్సిల్ ఫర్ గ్రీన్ రెవల్యూషన్ పర్యావరణ సంస్థ పాఠశాలకు ఔషధ మొక్కలను అందజేశారు. పాఠశాల ప్రాంగణంలో మెడిసినల్ గార్డెన్ ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ప్రోగ్రాం ఆఫీసర్ విశ్వేశ్వరరావు మాట్లాడుతూ... విద్యార్థులకు పరిపూర్ణమైన ఆరోగ్యానికి, జ్ఞాపకశక్తి సామర్థ్యం మెరుగుదలకు ఉపయోగపడే ఔషధ మొక్కల ప్రాధాన్యతను విద్యార్థులకు వివరించారు. విద్యార్థులకు మొక్కల రక్షణ, మొక్కలు పెంచే విధానంపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఏ వి దినేష్, ఎర్త్ క్లబ్ సభ్యులు చంద్రశేఖర్, విద్యార్థులు, సిజిఆర్ ప్రోగ్రాం కోఆర్డినేటర్ నగేష్, దాశరథ ఉపాధ్యాయుల బృందం తదితరులు పాల్గొన్నారు.



## జిల్లా వ్యాప్తంగా విస్తారంగా వర్షాలు

**గద్వాల జిల్లా ప్రతినిధి, జూలై 19 (నమస్తే ఉదయం):**
బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడనం ప్రభావంతో జోగులాంబ గద్వాల జిల్లా వ్యాప్తంగా విస్తారంగా వర్షాలు కురుస్తున్నాయి. శుక్రవారం జిల్లా వ్యాప్తంగా 84.1 మిల్లీమీటర్ల వర్షపాతం నమోదైంది. అత్యధికంగా గట్టు మండలంలో 13.8 మిల్లీమీటర్లు అత్యల్పంగా రాజోలీ,వడ్డేపల్లి మండలాలో 1.40 మిల్లీమీటర్ల వర్షపాతం నమోదైంది. కొన్ని గ్రామాల్లో లోతట్టు ప్రాంతాలు జలమయమయ్యాయి.

వివిధ మండలాల్లో నమోదైన వర్షపాతం వివరాలు ఇలా ఉన్నాయి. కేటిదొడ్డి 8.0 ధరూర్ 7.90, గద్వాల 6.80,ఇటిక్యాల 9.60, మల్దకల్ 11.20, గట్టు 13.80, అయిజ 1.5, రాజోలి 1.40, వడ్డేపల్లి 1.40, మానవపాడు 8.6, ఉండవెల్లి 5.80, అలంపూర్ 8.10 మి.మీలుగా నమోదైంది. అల్పపీడన ప్రభావంతో మరో రెండు రోజులపాటు జిల్లాలో భారీ వర్షపాతం నమోద వుతుందని వాతావరణశాఖ హెచ్చరిం చింది. ప్రస్తుతం కురుస్తున్న వర్షాలతో వాతావరణం వ్యవసాయానికి అనుకూలంగా మారింది. జిల్లాలోని పలు ప్రాంతాల్లో వరినాట్లు అక్కడక్కడా ప్రారంభించారు.

# మహిళలకు అందిస్తున్న సేవలపై షీ టీం అవగాహన

**గద్వాల జిల్లా ప్రతినిధి, జూలై 19(నమస్తే ఉదయం):**
జిల్లా ఎస్పీ టి.శ్రీనివాస రావు ఆదేశాల మేరకు షీ టీం బృందం శుక్రవారం కేటిదొడ్డి మండలం చింతల కుంట జెడ్పీహెచ్ఎస్ లో విద్యార్థులకు పోలీస్ షీ టీమ్ మహిళలకు అందిస్తున్న సేవల గురించి అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులు, ఉపాధ్యాయులు సూచనలు పాటిస్తూ చక్కగా చదువుకొని భవిష్యత్తు లక్ష్యాలను చేరుకోవాలని, ప్రతి విద్యార్థి షి టీమ్ సేవలను తెలుసుకోవాలని అన్నారు. అందులో భాగంగా షీటీమ్ అంటే ఏమిటి, అది ఎలా పని చేస్తుంది, అది వారికి ఎలా ఉపయోగ పడుతుంది, ఈవ్ టీజింగ్ సోషల్ మీడియా వేధింపులను ఇలా ఎదుర్కోవాలి, షి టీంను ఎలా అప్రోచ్ కావాలి, వంటి వివరాలు తెలియజేశారు. మహిళల అక్రమ రవాణా, బాలల దుర్వి



నియోగం, బాల్య వివాహాలు, బాల కార్మిక వ్యవస్థ వల్ల జరిగే నష్టాలను, మహిళలను వేధిస్తే నమోదు అయ్యే పోక్సో కేసులు, నిందితులకు పడే శిక్షల గురించి విద్యార్థులకు వివరించారు. అలాగే సైబర్ నేరాల గురించి, గుడ్ టచ్ , బ్యాడ్ టచ్ గురించి అవగాహన కల్పించారు. విద్యార్థినిలకు వేదింపులకు సంబందించి ఏలాంటి సమస్య ఎదురైనా వెంటనే డయల్ -100 , షీటీమ్ నంబర్ 8712670312 కు ఫోన్ చేసి సమచారం అందించాలని, నిందితుల పై చట్ట ప్రకారం చర్యలు తీసుకోవడం జరుగుతుందని అలాగే సమచారం అందించిన వారి వివరాలు గోప్యంగా ఉంచుతామని షీ టీమ్ బృందం వారు తెలియజేశారు.

ఈ కార్యక్రమంలో షిటీమ్ ఎస్ఐ శైలజ, హెచ్ఎం, ఉపాధ్యాయులు రవి క్రిష్ణ, రత్నాకర్ రెడ్డి, శంకర్ నాయక్, సుధ, మరియు 300 వరకు పాఠశాల విద్యార్థులు పాల్గొన్నారు.

# మణికొండ మున్సిపాలిటీలో ఉన్న సమస్యలకు వెంటనే పరిష్కరిస్తాం:డిప్యూటీ సీఎం బట్టి విక్రమార్క

**మున్సిపల్ సమస్యలు వివరించిన చైర్మన్ కస్తూరి నరేందర్**

**గండిపేట,జులై 19(నమస్తే ఉదయం):**
మణికొండ మున్సిపాలిటీలో ఉన్న సమస్యలకు త్వరితగతిన పరిష్కరించేందుకు నా వంతు సహాయ సహకారాలు అందిస్తారని తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క తెలిపారు. శుక్రవారం రాజేంద్రనగర్ అసెంబ్లీ కాంగ్రెస్ ఇంచార్జి,మణికొండ మున్సిపల్ చైర్మన్ కస్తూరి నరేందర్ ముదిరాజ్ అధ్వర్యంలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క ను కలిసిన మణికొండ మున్సిపల్ కాంగ్రెస్ నాయకులతో కలసి మణికొండ మున్సిపాలిటీలో ఉన్న సమస్యలను పరిష్కరించాలని సూచించారు.ఈ సందర్భంగా మణికొండ మున్సిపాలిటీ చైర్ పర్సన్ కస్తూరి నరేందర్ ముదిరాజ్ మాట్లాడుతూ...మున్సిపాలిటీ లో జనభా అనుగుణంగా ఏరియా ఆసుపత్రి,సబ్ స్టేషన్,జూనియర్ కళాశాల,అగ్నిమాపక కేంద్రం మంజూరు చేయాలి,ఇది వరకు మంజూరు అయి అగిపోయిన ఇబ్రహీంబాగ్, నెక్నాంపూర్ చెరువు పనులు మళ్లీ ప్రారంభించాలి, కనెక్టివిటీ రోడ్డులా సమస్య కూడా త్వరగా పరిష్కరించాలి, నియోజకవర్గంలో సమస్యల పై కూడా ఒక సమీక్షా సమావేశం నిర్వహించాల అని కోరారు.మణికొండ పార్టీ అధ్యక్షులు జితేందర్ మాట్లాడుతూ...ఇబ్రహీంబాగ్ చెరువు,సమస్య దోమల సమస్యకు శాశ్వత పరిష్కారం ఐన చెరువు అభివృద్ధి పనులు త్వరగా పునః ప్రారంభించండి అని అభ్యర్థించారు. దీంతో అన్నీ విషయాలపై సమీక్షా సమావేశం చేసి సమస్యల పరిష్కారం చేద్దాం అని భట్టి మాట ఇవ్వడం జరిగిందన్నారు. కార్యక్రమంలో కౌన్సిలర్ లక్ష్మి నారాయణ,కో ఆప్షన్ తాజ్, సీనియర్ నాయకులు ముత్యాలు,పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కిరణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.



మణికొండ మున్సిపల్ లో గల సమస్యలను డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్కకు వివరిస్తున్న మున్సిపల్ చైర్మన్ కస్తూరి నరేందర్

Printed and Published MEKALA DAMODAR REDDY on behalf of VANITHA Publications, and Printed at Vanitha Graphics, Maruthi Enclave, Attapur, Rajendra Nagar, Ranga Reddy,Telangana-500048. and Published at: H.No. 6-2-4/2, 1st Floor, Shivarampally , NPA, Rajendra Nagar, Ranga Reddy Telangana-500052. **Editor: M.Damodhar Reddy. "RNI. Title- Code: TELTEL/2023/87699**. Cell: 9492148733